## వేములవాడ(లేములవాడ ) చాళుక్యులు

## (క్రీ. శ. 750 – క్రీ . శ . 973)

1)వేములవాడ  చాళుక్యుల  తొలి కుటుంబ సభ్యులు  బాదామి చాళుక్య రాజైన రెండవ పులకేశి దగ్గర పనిచేశారని ప్రముఖ చరిత్ర కారులైన బి. ఎన్. శాస్త్రి గారు అభిప్రాయ పడ్డారు. . వారి పరాక్రమనికి మెచ్చుకొని బాదామి చాళుక్య రాజులు,     సత్యాశ్రయ రణ విక్రమునకు 'సపద లక్ష' ప్రాంతాన్ని (నేటి తెలంగాణ లో ని కరీం నగర్ , నిజామాబాద్ జిల్లాలు ) , బోధన్ రాజధాని గా చేసుకొని పాలించటానికి ఇచ్చారుట. సత్యాశ్రయ రణ విక్రముని వారసులైన పృత్వీ పతి , రాజాధిత్య పృత విక్రముడు చాళుక్య రాజుల యుద్ధాలలో సహాయం చేశారు .

2) బాదామి చాళుక్యుల పతనం అనంతరం , వేములవాడ చాళుక్యులు , రాష్ట్రకూటుల కింద రాజులు గా , అర్ధ – స్వతంత్ర హోదాలో రెండు సంవత్సరముల పాటు పరిపాలన చేశారు.

3)ఈ కుటుంబ చరిత్ర మనకు  ( i ) కొల్లిపర, (  ii )కురవ గట్ట, ( iii ) పరభని ( iv  ) వేములవాడ శాసనాల ద్వారా తెలుస్తోంది. అంతే  కాకుండా **పంప కవి రాసిన 'విక్రమార్జున విజయం** ' లోనూ ఈ కుటుంబ వంశా వళి వివరాలు ఉన్నాయి.

**వినయాదిత్య యుద్ధ మల్ల I  (క్రీ. శ. 750  – క్రీ . శ . 775 )**

(రాజధాని : బోధన్ ) ((కరీంనగర్ & నిజామాబాద్ జిల్లాలు ) (ఇక్కడ చోటుకు  'సపద లక్ష ' పేరు  ఉంది )

**అరికేసరి I (క్రీ. శ. 775   – క్రీ . శ . 800  )**

**నరసింహ I**

**యుద్ధ మల్ల II**

**(నోట్: ఈ మధ్యకాలపు వివరాలు తెలియటం లేదు )**

**బద్దెగ (క్రీ. శ. 850    – క్రీ . శ . 895   )**

ఇతని బిరుదులు : "సొలద గండ ", '42 యుద్ధా లలో వీరుడు' , 'ఓడింప బడని వీరుడు '

ఇతను బద్దెగే శ్వరాలయము నిర్మించాడు. దీన్నే వేములవాడలోని భీమేశ్వరాలయం అంటున్నారు .

↓

**యుద్ధ మల్ల III (క్రీ. శ. 895 – క్రీ . శ . 915 )**

↓

**నరసింహ II ( క్రీ. శ. 915 – క్రీ . శ . 930 )**

('కళా ప్రియ' అనే ప్రదేశం లో విజయ స్థూపాన్ని స్థాపించాడు . )

('జకన్వి ' అనే రాజకుమారిని వివాహమాడాడు)

↓

**అరి కేసరి III (క్రీ. శ. 930 – క్రీ . శ . 941 )**

ఇతని కాలం **లో కన్నడ కవి 'పంప' 'విక్రమార్జున విజయం** ' అనే కన్నడ కావ్యం రాశాడు .

ఇతని కాలం లో **వేములవాడలో 'ఆదిత్య గృహము** ' నిర్మించ బడింది

ఇతను **'రేవకణి ర్మడి', 'లోకాంబిక** ' అనే ఇద్దరు రాజ కన్యలను వివాహమాడాడు

ఇతనికి 'రేవకణి ర్మడి' భార్య ద్వారా '**వగరాజు** ' అనే కొడుకు ; మరియు **'లోకాంబిక'** భార్య ద్వారా 'భద్ర దేవ' అనే కొడుకు జన్మించారు

అందువల్ల రాజ్యాన్ని రెండు భాగాలు చేశారు .

↓

**వగరాజు**

ఇతని రాజధాని : గంగాధర

వగరాజు , 'యశస్తిలక చంపు ' అనే గ్రంథం రాసిన సోమ దేవ సూరి ని ప్రోత్సహించాడు .

సోమదేవ సూరి , వగ రాజుని

**భద్ర దేవ**

ఇతని రాజధాని : వేములవాడ

↓

'పాద పద్మోప జీవి ' అని వర్ణించాడు

భద్ర దేవు ని కుమారుడైన

**అరికేసరి IV**(క్రీ. శ. 946 – క్రీ . శ . 968 )

కాలం లో రాష్ట్ర కూటు రాజుల ప్రభావం అంతమైనది

తెలంగాణ ప్రాంతం లో రాష్ట్ర కూటుల ప్రభావం పోయి , కల్యాణి చాళుక్యుల ప్రభావం వచ్చినట్లు మెదక్ జిల్లాలో **కొర ప్రోలు** వద్ద లభ్యమైన **తైల రాజు (క్రీ. శ . 973 )** శాసనం ద్వారా మనకు తెలుస్తోంది